## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

వలిగొండ ఏప్రిల్ 8 ప్రజాకలం:వలిగొండ, నాగిరెడ్డిపల్లి రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రైలు పట్టాలకు సమీపంలో మంగళవారం గుర్తించిన రైల్వే పోలీసులు నల్లగొండ మార్చురీకి తరలించినట్లు రైల్వే పోలీసులు



తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ నాగిరెడ్డిపల్లి రైల్వే పోలీస్టేషన్ల మధ్య మాం దాపురం గ్రామ పరిధిలో రైలు పట్టాలకు సమీపంలో ఉదయం 11 గంటల సమయంలో దుర్వాస వస్తుండడాన్ని గమనించిన రైల్వే సిబ్బంది పరిశీలించి చూడగా గుర్తు పట్టలేని విధంగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించి రైల్వే పోలీసులకు సమాచాం ఇచ్చారు.ఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు శనివానికి పంచనామ నిర్వహించారు.గుర్తు తెలియని రైలుకు పడి 4,5 రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొని ఉంటాడని,మృతుని వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయస్సు, నలుపు రంగు ఫుల్ టీ షర్ట్, సిమెంట్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్న ఇతని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదని తెలిపారు.నల్లగొండ రైల్వే స్టేషన్ సుపరిండెంట్ నవీన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు రైల్వే ఎస్సై బి. రామకృష్ణ తెలిపారు. మృతుని సమాచారం తెలిస్తే నల్లగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై ఫోన్ నంబర్ 8712658595 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## గుంతలను పూడ్చిన కాంగ్రెస్ నాయకులు

వలిగొండ ఏప్రిల్ 08 ప్రజాకలం:వలిగొండ మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామ



స్టేజి వద్ద భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై గుంతలు గుంతలు ఏర్పడతంతో వాహన దారుల తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.వాహన దారులు ప్రమాదాల బారిన పడకుండా అక్కంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై ఏర్పడిన గుంతలను మట్టితో పుడ్చారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, దుర్గయ్య,కృష్ణ,సంతోష్ రెడ్డి,ఆంజనేయులు,వీరారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

అడ్డగూడూర్/ఏప్రిల్ 08(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామం లో IKP ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతు రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని తెలిపారు. పండిన ప్రతి గింజల్లో రైతుల చెమట చుక్కలు ఉంటాయని గుర్తుచేశారు.దళారుల చేతులో రైతులు మోసపోవద్దని సీఈవో వెంకటేశ్వర్లు బ్యాంకు సిబ్బంది శివ, రవి, నరేష్ రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో PACS డైరెక్టర్ కడారి శ్రీశైలం వెల్దేవి గ్రామ శాఖ అధ్యక్షులు మంటిపల్లి గంగయ్య మాజీ డైరెక్టర్ బోడ యాదగిరి మాజీ ఉపసర్పంచ్ కోటమర్తి జలంధర్, రాచకొండ చెన్నయ్య నిమ్మల అంజయ్య గోలి అంజయ్య రాచకొండ సత్తయ్య నిమ్మల శ్రీను కాంగ్రెస్ యువ నాయకులు మంటిపల్లి మహేందర్, మిట్ట గడపల నాగేష్, గోలి నరసింహ,పిల్లి వెంకన్న, కోటమర్తి రమేష్,నిమ్మల ప్రదీప్, రాజు రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు..




## వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 08,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ, జల్పల్లి మున్సిపల్ కార్యాలయంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి వాటర్ వర్క్స్ అధికారుల తో ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలో ప్రజలకు ఎటువంటి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వాటర్ లైన్మెన్లు కూడా దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, జలమండలి అధికారులు వాటర్ లైన్ మ్యాన్లు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్



కందుకూరు, ఏప్రిల్ 08,(ప్రజా కలం)

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండలం లో ఆకుల మైలారం మిరా?న్పేట్, గుమ్మడివిల్లి తండా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్ జెడ్పి ఫ్లోర్ లీడర్ మాజీ ఏనుగు జంగారెడ్డి కందుకూర్ మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి కందుకూరు మండల్ ఇంచార్జి పెంటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ మాట్లాడుతూ హింసలేని స్వతంత్ర పోరాటంలో విజయం సాధించిన భారత దేశం నేడు మత విద్వేషాలకు బీజేపీ ప్రభుత్వం పునాది వేస్తోందని అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని అడుగడుగునా అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వమని అన్నారు.రాజ్యంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ ప్రజల హక్కులను హరించే కుట్రలో భాగమే అంబేద్కర్ గారిని అవమానించడం జరుగుతుందని అన్నారు.దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం తో కాంగ్రెస్ పార్టీ రాజ్యంగాన్ని పరిరక్షిస్తుందని దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ,కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ గారిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారత దేశం బలమైన రాజ్యంగా విలువలతో కూడిన అభివృద్ధి చెందిన దేశం భారత దేశం అని తెలియజేయడం జరిగింది . రాహుల్ గాంధీ గారు భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజల్లో సమానత్వం, సౌభ్రతుత్వం పట్ల పాదయాత్ర చేసి దేశ ప్రజలను చైతన్యవంతం చేశారని గడిచిన 11 ఏళ్లుగా రాజ్యాంగాన్ని రాజ్యంగా విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు.జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిపై చేసిన ప్రసంగం పై దేశవ్యాప్తంగా ప్రశ్నించాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, నాయకులు అందుగుల సత్యనారాయణ, అఫ్జల్ బేగ్, సరికొండ జగన్ ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్ సయ్యద్ అజీజ్, సులేమాన్, దంతోజు నర్సింహా చారి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కంబాల పల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అండెకర్ సురేందర్, పల్స శ్రీనివాస్ మహేందర్, మంద సాయిలు ఆదిమూలం శ్రీకాంత్, వరికుప్పల బాబు,బుక్క పాండు రంగారెడ్డి,గాదె కుమార్,మిగడ శేఖర్, యాదగిరి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారత్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో అర్హులకే మిగిలిన 41 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని ఆర్డీవో, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్లకు వినతి పత్రం అందజేత



ఎల్లారెడ్డి ఏప్రిల్ 08 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని సోమార్ పేట రోడ్డులో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన 300 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో పంపిణీ చేయగా మిగిలిన 41 ఇళ్లను వార్డుల వారీగా గ్రామ సభలు పెట్టి నిజమైన అర్హులను గుర్తించి వారికి కేటాయించాలని స్థానిక భారత్ రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మంగళవారం ఆర్డీఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్మించిన 300 డబుల్ బెడ్ రూమ్లను అప్పటి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో 259 ఇళ్లకు వార్డుల వారిగా గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో డ్రా తీసి నిజమైన అర్హులను ఎంపిక చేశామన్నారు. మిగతా 41 ఇళ్లకు గాను కొంతమంది దళారులు రంగంలోకి దిగి పేద ప్రజల వద్ద డబ్బులు వసూలు చేసి ఇల్లు ఇప్పిస్తామని మోసం చేస్తున్నారని, ఈ విషయం తమ దృష్టికి వచ్చినట్లు వారు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా వార్డుల వారీగా గ్రామ సభలు ఏర్పాటు చేసి నిజమైన అర్హులను గుర్తించి వారికి మిగతా 41 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్, మండల అధ్యక్షులు జలంధర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, మాజీ కౌన్సిలర్ ఎరుకల సాయిలు, డైరెక్టర్ నారాయణ, దేవదాస్, పౌలు, నాయకులు, శ్రవణ్ కుమార్, ఇమ్రాన్, వసంతం, పాషా , గంగారెడ్డి, అరవింద్ గౌడ్, బత్కత్ , బబ్లూ , పడమటి దయాకర్, రవి పాల్గొన్నారు...

## రోహింగ్యాలను పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ ఎంఐఎం పార్టీలు

### రోహింగ్యాల వల్ల ఇటు రాష్ట్రానికి అటు దేశానికి పొంచి ఉన్న ప్రమాదం

### జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలో బిజెపి జెండా ఆవిష్కరణలో పాల్గొన్న బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్




మహేశ్వరం, ఏప్రిల్ 08,(ప్రజా కలం)

కాంగ్రెస్ ఎంఐఎం పార్టీలు రోహింగ్యాలను పెంచి పోషిస్తున్నాయని బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలో బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై పార్టీ శ్రేణులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఏకాత్మ మానవతావాద సైదాంతిక పునాదులపై ఏర్పడి దేశ నిర్మాణంలో సమర్పిత భావంతో అంకుటిత దీక్షతో కృషిచేస్తూ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తూ దేశానికి పునర్వైభవం తీసుకొచ్చి దేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా గుర్తింపు తెచ్చుకుందని మరి అలాంటి పార్టీలో భాగస్వామ్యం అవడం మనమందరం అదృష్టంగా భావించాలని కొనియాడారు. గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ మరియు ఎంఐఎం పార్టీలు రోహింగ్యాలను పెంచి పోషిస్తున్నాయని వారిని ఓటు బ్యాంకు గా తయారుచేసి ఎన్నికల్లో ఉపయోగించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోహింగ్యాల వల్ల ఇటు రాష్ట్రానికి అటు దేశానికి ప్రమాదం పొంచి ఉందని మరి అలాంటి రోహింగ్యాలకు జల్‌పల్లి మున్సిపాలిటీ అడ్డాగా మారిందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రోహింగ్యాలను గుర్తించి వారికి అందుతున్న ప్రభుత్వ ఫలాలను, గుర్తింపు కార్డులను రద్దుచేసి తిరిగి వారి సొంత దేశానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు వివేకానంద గౌడ్ (కపిల్ గౌడ్), జిల్లా మాజీ అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు శాంత్ కుమార్, గొరిగే మల్లేష్, బిజెపి ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, బిజెపి ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్, చించోలి గణేష్, బీజేపీ నాయకులు హరికృష్ణ, రాజేందర్, శివకుమార్, భరత్, శ్రీను, నవీన్, అనిల్, హరి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



ఎల్లారెడ్డి ఏప్రిల్ 08 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలో మంగళవారం టిఎన్జీవోస్ తాలూకా శాఖ కార్యాలయు నూతన భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల కోసం అందుబాటులో ఉండే ఆధునిక సౌకర్యాలతో కూడిన కార్యాలయ భవనం నిర్మాణం ఎంతో అవసరమని, త్వరలోనే దాని నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగుల హక్కులు, అవసరాలు పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 పథకం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి ఏప్రిల్ 08 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ. 35 కోట్ల నిధులతో చేపడుతున్న తాగునీటి సరఫరా పనులను మంగళవారం స్థానిక శాసన సభ్యులు మదన్ మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఏఈ, డీఈ, సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి, ప్రాజెక్టు పనుల పురోగతి, నాణ్యతపై సమగ్రమైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు వేగంగా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా పూర్తి చేయాలని ఆయన అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఎల్లారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదగాలి

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 08 ప్రజా కలం ప్రతినిధి : విద్యార్థులు సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదగాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. మంగళవారం జరిగిన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విజ్ఞానంతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తాను ఎల్లవేళలా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కళాశాల తరఫున ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ను శాలువా మెమొంటోతో ప్రిన్సిపల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రంలో ప్రత్యేక అథితులుగా ఆర్డీవో ప్రభాకర్, డీఎస్పీ శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రామ్ రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరి నియోజకవర్గంలోని అవినీతిలో నెంబర్ వన్ కార్పొరేటర్ శ్రవణ్

## - సైకోల వివరిస్తున్న శ్రవణ్ - బిఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



**మల్కాజిగిరి,ఏప్రిల్08, (ప్రజా కలం ప్రతినిధి)**

మల్కాజిగిరి నియోజకవర్గం లోని కార్పొరేటర్ లలో అవినీతిపరుడు ఎవరైనా ఉన్నారు అంటే నెంబర్ వన్ గా నిలిచేది బిజెపి మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆరోపించారు. మంగళ వారం మల్కాజిగిరిలో జగదీష్ గౌడ్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి వారు మాట్లాడుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో,మీడియాకు వెల్లడించిన వార్తలలో శ్రవణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జారుడు రాజకీయాలు చేస్తున్నాడని బిజెపి చేసిన పనులను గుంట నక్క లాగా వివరిస్తూ తను చేసినట్లు చెప్పుకుంటున్నాడని శ్రవణ్ సిగ్గుమాలిన తనానికి నిదర్శనమని జగదీష్ గౌడ్ విమర్శించారు. నియోజకవర్గానికి కావలసిన పనులు కావలసిన అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కి ఇచ్చిన విజ్ఞాపన పత్రంతో పనులు శాంక్షన్ అయ్యాయని దానికి కమిషనర్ ప్రాముఖ్యత ప్రకారం పనులకు కోసం వివరణ ఇవ్వాలని కోరగా మొదటగా 10 కోట్ల రూపాయల కోసం ఎమ్మెల్యే లేటర్ ను కమిషనర్ కు అందిస్తే దానికి పాత పనులే మేము చేశామని కార్పొరేటర్ చెప్పుకోవడం చాలా దుర్మార్గమన్నారు. మల్కాజిగిరి డివిజన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ తన కార్యాలయంలో కూర్చొని సోషల్ మీడియాలో పనికిరాని పోస్టు పెడుతూ శ్రవణ్ కార్పొరేటర్ ఓ సైకోలా వ్యవహరిస్తున్నారని,డివిజన్ లో ప్రజలు ఇతని గుర్తుపట్టారని డివిజన్ లో ఇతను చేసే పనులు ఏమీ లేవని ఎమ్మెల్యే చేపిచ్చే అభివృద్ధి పనులలో తను వెళ్లి కొబ్బరికాయలు కొట్టి తను చేసినట్లుగా వ్యవహరిస్తూ సోషల్ మీడియాలో పెట్టుకుంటూ తిరిగే వ్యక్తి శ్రవణ్ అని విమర్శించారు.

నియోజకవర్గంలోని ఏ కార్పొరేటర్ చేయని విధంగా ఇసుక కంకర పడితే గదలాగా వాలిపోయి పక్కవారి ఫోన్లో మాట్లాడి ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేస్తూ అవినీతిలో నెంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా సైకో శ్రవణ్ ఉన్నాడని పూర్తి ఆధారాల తో త్వరలో అన్ని వివరిస్తానని ఆరోపించారు. అధికారులు కూడా కాంగ్రెస్ బిజెపి నాయకులను అభివృద్ధి పనుల ప్రారంభంలో వారికి సమాచారం ఇస్తూ ఎమ్మెల్యేను ప్రజలలో లేదు అనే విధంగా చూపే ప్రయత్నం జరుగుతుందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని చెప్పారు. డివిజన్ లో కార్పొరేటర్ గా నేను ఓడిపోయిన కూడా ప్రజల మధ్యలో ఉండి ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పనులను చేపిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు.

హిందూ అని చెప్పుకుంటూ మీదికి హిందువుగా వ్యవహరిస్తూ ఏదైనా ర్యాలీ జరిగినప్పుడు జెండా పట్టుకుని జై శ్రీరామని పక్కకు జరగడమే తప్ప నిజంగా హిందువుగా వ్యవహరించడం లేదని మా ఎమ్మెల్యే,మేము నియోజకవర్గంలో హిందువుల్లాగా ఉన్నవారిలో మొదటి స్థానంలో ఉంటామని చెప్పారు. ఇలాంటి వాక్యాలు మళ్ళీ చేస్తే రాజకీయా సన్యాసం తీసుకునే విధంగా అన్ని ఆధారాలతో నీ బతుకును బట్టబయలు చేస్తామని హెచ్చరించారు.



## ఎన్ఎస్ఎస్ క్యాంప్ లో భాగంగా రోడ్డు పక్కన చెత్తను శుభ్రం చేసిన విద్యార్థులు....

ఎల్లారెడ్డి ఏప్రిల్ 08 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో హాజీపూర్ తండాలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా మంగళవారం విద్యార్థులు రోడ్డు పక్కనున్న చెత్తను శుభ్రం చేశారు. అలాగే ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల వంట గది పరిసరాలను కూడా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. చంద్రకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా నాయకులను వేధిస్తున్నాడని కె పి హెచ్ బీ కాంగ్రెస్ పార్టీ నాయకుడి పై కేసు నమోదు

కూకట్ పల్లి, ఏప్రిల్ 08, ప్రజా కలం ప్రతినిధి:

మహిళలను గౌరవిస్తామని మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంత పార్టీ కార్యకర్తలపైనే అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం. బాధితుల వివరాల ప్రకారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అనుచరుడు గాదే శివ చౌదరి అనే వ్యక్తి మహిళ కార్యకర్తలను వేధిస్తున్నాడని కె పి హెచ్ బి పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నాయకుడు గాదె శివ చౌదరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా సమాచారం. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వల్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని వద్ద నుండి ఫోన్ సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా సమాచారం. ఇతను మహిళల పట్ల ప్రవర్తిస్తున్న ఆగడాలను అరికట్టాలంటే కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని, పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఇప్పటికే హై కమాండ్ కు సమాచారం పంపినట్లుగా బాధితులు తెలుపుతున్నారు. ఇంతేకాక గతంలో బాలాజీ నగర్ లో మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు కాలనీవాసులు ఇల్లు ఖాళీ చేసి పంపించినట్లుగా బాధితులు చెపుతున్నారు. ప్రస్తుతం కె పి హెచ్ బి కేంద్రంగా బండి రమేష్ అండదండలతో కార్యకలపాలు జరుపుతున్నట్లుగా ఇల్లీగల్ దందాకు పాల్పడుతున్నట్లుగా పలువురు ఫిర్యాదు చేసినట్లుగా బాధితులు తెలిపారు.



## స్పీకర్ గడ్డం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 08, ప్రజా కలం ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మంగళవారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రసాద్



కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో స్పీకర్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, సామాజిక సేవా కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. గతంలో నియోజకవర్గంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను స్పీకర్ తో పంచుకున్నారు. డా రఘునాథ్ బాబు ఆధ్వర్యంలోని ఆదరణ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కూడా సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా వచ్చిన వారికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు ప్రజల కోసం పనిచేసే ప్రతి ప్రయత్నానికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

మల్కాజిగిరి,ఏప్రిల్08(ప్రజా కలం ప్రతి నిధి):

తార్నాక నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ-కిడ్జ్ విద్యార్థులు కేజీ క్లాసులు పూర్తి చేసుకొని ప్రాథమిక తరగతులలో అడుగు పెడుతున్న విద్యార్థులకు ఈ చాంప్స్ విద్యార్థులు వారి యొక్క ప్రాథమిక తరగతులు పూర్తి చేసుకొని ఉన్నత పాఠశాలలో అడుగుపెడుతున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాఠశాల జి.ఏం గోపాల్ రెడ్డి,ఏజిఏం బాల పరమేశ్వరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత చదువులను చదువుకొని గొప్ప స్థాయిలలో నిలిచి అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్,ఈ-చాంప్స ఆర్%డ%డి హెడ్ మహేశ్వరి, ఈ-కిడ్జ ఆర్%డ%డి హెడ్ మీనా, ఈ-చాంప్స కో-ఆర్డినేటర్ లక్ష్మీ భవాని,ఈ కిడ్జ కో- ఆర్డినేటర్ నూర్,ఈ-చాంప్స వీపి సరిత,ఈ -కిడ్జ వీపి షాహీన్,మహేందర్, పాఠశాల సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ప్రజా వ్యతిరేక పాలనను ఎండగట్టాలి

### - ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్ పల్లి, ఏప్రిల్ 08, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శేర్లింగంపల్లి నాయకులతో ఈనెల 27వ తేదీన జరగబోవు బీఆర్ఎస్ బహిరంగ సభకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల అట్టడుగు వర్గాల నుంచి ఉన్నత స్థాయి వర్గాల వరకు అందరూ తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రతి ఒక్కరికి తెలిసేలా ఎండగట్టాలని అన్నారు. నేడు చిరు వ్యాపారస్తులు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే వారు కూడా ఎంతో సతమతమవుతూన్నారని, ఈనెల 27వ తేదీన జరుగు పార్టీ బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలను స్వచ్ఛందంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, మాధవరం రంగారావు, నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, వాళ్ల హరీష్ రావు, కలిదిండి రోజా, రామకృష్ణ, గోపా శ్రీనివాస్, పి శ్రీకాంత్, కలీం, సిద్ధం శ్రీకాంత్, నక్క శ్రీనివాస్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ పరికరాలకై వినతి పత్రం అందజేత



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8(ప్రజా కలం)

మంగళవారం బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో బంగరిగళ్ళ మహేందర్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కోశాధికారి, ఆదిబట్ల మున్సిపాలిటీ స్పెషల్ ఇంచార్జి అధ్యక్షతన కొంగరకలాన్ లోని ఎస్ఆర్కె వెంచర్ పట్టణ పకృతి వనం నం-8 లో ఓపెన్ జిమ్ పరికరాల రిపేర్, కొత్త పరికరాల గురించి ఆదిబట్ల మున్సిపాలిటీ కమిషనర్ బాలకృష్ణ కి వినతి పత్రం అందజేశారు. కొంగరకలాన్ గ్రామంలో ఎస్ఆర్కె వెంచర్ (బీరప్పగుడి) పట్టణ పకృతి వనం నం-8 ఆదిబట్ల మున్సిపాలిటీ లో ఓపెన్ జిమ్ నట్టు బోల్ట్ లు రిపేర్ మరియు కొన్ని పరికరాలు లేవని గ్రామ ప్రజలు మహిళలు పురుషులు యువకులు పిల్లలు ప్రతి రోజు ఉదయం సాయంత్రం తమ ఆరోగ్య రిత్య ఎక్ససైజ్ చేసుకోవడానికి వస్తుంటారని ప్రజలు నిత్యం సేవించే ఆహారం కల్తీ లోపం వల్ల చిన్న వయస్సులోనే బిపి షుగర్ ఇలా అనేక మంది ప్రజలు రకరకాల జబ్బులు అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల పైన ఉన్నది ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఓపెన్ జిమ్ పరికరాల రిపేర్ కొన్ని కొత్త పరికరాలు వెంటనే తగు చర్యలు తీసుకొని మరమ్మతులు చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో దండిగా శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు




## నాచారం డివిజన్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నియామకం

మల్కాజిగిరి,ఏప్రిల్08(ప్రజా కలం ప్రతినిధి):

నాచారం డివిజన్ ఎంఆర్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.



నాచారంలోని బాబా సాహెబ్ విగ్రహం వద్ద ఉప్పల్ నియోజక వర్గ ఎంఆర్పిఎస్ కో ఆర్డినేటర్లు ఏర్పుల నాగరాజు,చిదురాల యాకస్వామి ఆధ్వర్యం లో నాచారం డివిజన్ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు గా శ్రీ మూర్తి నాగరాజు,జనరల్ సెక్రెటరీగా వేర్పుల సతీష్ లను నియమిస్తూ నియామక పత్రం అందచేశారు. సభ్యులు గా మధు,అనిల్, రవి,సురేష్ లను నియమించినట్లు నాగరాజు,యకస్వామి లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ పై నమ్మకం తో బాధ్యతలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. జాతి మనుగడ కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్ముల మధు,హరి,శ్రీకాంత్,శేఖర్, కరుణాకర్ పాల్గొన్నారు.

## ఇల్లు కాలిపోయిన బాధితులకు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ చేయూత

మల్కాజిగిరి,ఏప్రిల్08,(ప్రజా కలం ప్రతినిధి)

ఇటీవల గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయి రోడ్డు పాలైన రాజు,బాలమణి దంపతులకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్



డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ దంపతులు అండగా నిలిచారు. ఈనెల నాలుగో తేదీ శుక్రవారం షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న ఎలక్ట్రికల్ పరికరాలతో పాటు నిత్యవసర సరుకులు కాలి పోయి బూడిద అయ్యాయి. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ దంపతులు మంగళవారం సంఘటన స్థలానికి వెళ్లి కాలిపోయిన ఇల్లు పరిశీలించి బాధితురాలు బాలమణికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్,స్థానిక నాయకులు, మహిళా నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లు కాలిపోయిన బాధితులకు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ చేయూత

మల్కాజిగిరి,ఏప్రిల్08,(ప్రజా కలం ప్రతినిధి)

ఇటీవల గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయి రోడ్డు పాలైన రాజు,బాలమణి దంపతులకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ దంపతులు అండగా నిలిచారు. ఈనెల నాలుగో తేదీ శుక్రవారం షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న ఎలక్ట్రికల్ పరికరాలతో పాటు నిత్యవసర సరుకులు కాలి పోయి బూడిద అయ్యాయి. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ దంపతులు మంగళవారం సంఘటన స్థలానికి వెళ్లి కాలిపోయిన ఇల్లు పరిశీలించి బాధితురాలు బాలమణికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్,స్థానిక నాయకులు, మహిళా నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పిఠాపురంలో కూటమి కుమ్ములాటలు

కాకినాడ : పిఠాపురం కూటమి పార్టీల్లో ఏం జరుగుతోంది? డిప్యూటీ సీఎం పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ నియోజకవర్గంలో టీడీపీ పట్టు తప్పుతోందా? అక్కడ సోలో పవర్‌గా ఎదగడానికి జనసేన స్కెచ్ గీస్తోందా? అంటే పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయి.. పవన్ కోసం టీడీపీ నేత వర్మ 2024 ఎన్నికల్లో తన సీటు త్యాగం చేసారు. ఆ సమయంలోనే ఎమ్మెల్సీ సీటు పైన హామీ దక్కింది. అయితే, పది నెలలు పూర్తయినా ఎమ్మెల్సీగా అవకాశం రాలేదు. ఇక జనసేన సభలో నాగబాబు చేసిన కామెంట్స్ వర్మ మద్దతు దారులు, టీడీపీ శ్రేణులకు ఆగ్రహం తెప్పించాయి..పిఠాపురంలో వర్మకు చెక్ పెడుతున్నారా? నాగబాబు ఎమ్మెల్సీ హోదాలో పిఠాపురంలో ఎంట్రీ ఇచ్చి హడావుడి చేస్తుండటంతో టీడీపీ కేడర్‌లో ఈ సందేహం మొదలైంది. నాగబాబు పిఠాపురంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అన్నా క్యాంటీన్ ను ప్రారంభించారు. పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మకు ప్రాధాన్యత లేకుండా జనసేన నేతలు వ్యవహరిస్తున్న తీరు వర్మ టీడీపీ కేడర్ కు నచ్చటం లేదంట. దీంతో, పార్టీకి అనుకూలంగా కాకుండా జై వర్మ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. నాగబాబు పర్యటన సమయంలో వర్మ మద్దతు దారుల నినాదాలకు కౌంటర్‌గా జనసేన కేడర్ జై జనసేన అంటూ నినాదాలు చేసారు. పిఠాపురం కేంద్రంగా రోజు రోజుకీ ముదురుతున్న ఈ వివాదం ఇప్పుడు రెండు పార్టీల శ్రేణులకు అంతు పట్టకుండా తయారైందంట.ఇటీవల పిఠాపురంలో జనసేన ప్లీనరీ వేదికగా నాగబాబు చేసిన వ్యాఖ్యలతో రెండు పార్టీ శ్రేణుల మధ్య గ్యాప్ మరింత పెరిగింది. వర్మకు ఎమ్మెల్సీ ఇవ్వకుండా పవన్ సోదరుడు నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వటం.. మంత్రిగానూ ఛాన్స్ ఇవ్వాలని నిర్ణయించటం టీడీపీ కేడర్ కు ఆగ్రహం తెప్పిస్తోంది. పిఠాపురంలో పవన్ గెలుపులో వర్మ కీలక పాత్ర పోషించారు.ఎన్నికల తరువాత క్రమేణా వర్మ ? జనసేన శ్రేణుల మధ్య గ్యాప్ పెరుగుతోంది. స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. జనసేన ప్లీనరీ వేదికగా నాగబాబు ఎవరైనా పవన్ విజయం వెనుక ఉన్నామని భ్రమ పడితే అది వారి ఖర్మ అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల పైన టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.ఇటీవల పిఠాపురం జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్‌తో టీడీపీ శ్రేణులు వాగ్వాదానికి దిగారు. వర్మకు ప్రాధాన్యత ఇవ్వకపోవటంపైన నిలదీసిన కార్యకర్తలు.. వర్మ చెబితేనే పవన్‌కు ఓటు వేసామని తేల్చి చెప్పారు. ఆ క్రమంలో వర్మ ను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలంటూ స్థానికులు కోరుతున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు ఎమ్మెల్సీ హోదాలో నాగబాబు రెండు రోజుల పాటు పిఠాపురంలో పర్యటనకు వచ్చారు. నియోజకవర్గం పెత్తనం తన సోదరుడు చేతిలో పెట్టేలా పవన్ డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.ఇక నుంచి పిఠాపురం బాధ్యతలు నాగబాబు చూస్తారని జనసేన వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఆ సెగ్మెంట్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, నూతన నిర్మాణాలను నాగబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారు. త్వరలోనే నాగబాబు మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. నాగబాబు ఎంట్రీతో నియోజకవర్గంలో రెండు పార్టీల కేడర్ మధ్య గ్యాప్ స్పష్టంగా కనిపించింది. జనసైనికులు పార్టీ నినాదాలతో హోరెత్తిస్తే, టీడీపీ శ్రేణులు వర్మ అనుకూల నినాదాలతో మోత మోగిస్తున్నాయి. ఆ క్రమంలో పిఠాపురం కేంద్రంగా వర్మ లక్ష్యంగా చోటు చేసుకునే రాజకీయంగా పై ఉత్కంఠ కొనసాగుతోంది.

**టీడీపీ నేతలపై కేసులు..** అలజడి జరిగింది నాగబాబు పర్యటనలోనే అయినా, టీడీపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది మాత్రం ఆయన కాదు. అయితే ఫిర్యాదు చేసిన జనసేన నేత పేరు కూడా నాగబాబే కావడంతో అత్యుత్సాహంతో కథనాలు వండి వారుస్తోంది. టీడీపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు అందింది వాస్తవమే, అయితే ఫిర్యాదు చేసింది ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కాదు, మొయిళ్ల నాగబాబు. ఆయన కూడా జనసేన నాయకుడే. ఆయన ఎవరిపై కేసు పెట్టారనేదే ఇప్పుడు అసలు ప్రశ్న. ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు టీడీపీ నేతలేనా, లేక పసుకు కండువాల ముసుగులో ఉన్న అల్లరి మూకలా..? పోలీస్ విచారణలో తేలాల్సి ఉందినాగబాబు పిఠాపురం పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రత్యేకంగా సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి ధన్యవాదాలు చెబుతూ ఓ ప్రెస్ నోట్ విడుదల చేశారు. తన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు స్థానిక జనసేన నేతలకు కూడా థ్యాంక్స్ చెప్పారు. అయితే టీడీపీ నేతలు రచ్చ చేయడంపై ఆయన ఎక్కడా పెదవి విప్పలేదు. నాగబాబు పిఠాపురం పర్యటనలో తనను అడ్డుకుని మోటార్ సైకిల్ అద్దాలు పగలగొట్టారని జనసేన నేత మొయిళ్ల నాగబాబు పోలీసులకు ఫిర్యాదు చేయడం విశేషం. తన విధులకు ఆటంకం కలిగించారంటూ పిఠాపురం అడిషనల్ ఎస్సై జానీ భాషా కూడా మరో ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులపై గొల్లప్రోలు పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేయడం విశేషం.పిఠాపురం వ్యవహారం రెండు పార్టీల అధిష్టానాల వద్దకు వెళ్లింది. ప్రస్తుతానికి ఈ వ్యవహారంపై అధినేతలిద్దరూ సైలెంట్ గానే ఉన్నారు. నాగబాబు తొలి పర్యటనే ఇలా జరగడంతో అటు జనసేన నేతలు కూడా గుర్రుగా ఉన్నారు. పిఠాపురంలో జనసేనకు పక్కలో బల్లెంలా మారేందుకు టీడీపీ నేత వర్మ శక్తి వంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ పదవి వచ్చి ఉంటే వర్మ సైలెంట్ గా ఉండేవారు. కానీ అటు సీటు త్యాగం చేసి, ఇటు పదవి రాకపోవడంతో ఆయన హర్ట్ అయ్యారు. దీంతో పిఠాపురం కాస్త హాట్ సీట్ గా మారింది. ప్రస్తుతానికి కేసుల వరకు వ్యవహారం వచ్చింది. ముందు ముందు ఇంకే జరుగుతుందో చూడాలి.

# రైజింగ్ స్టేట్ గా ఆంధ్ర

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్థిర ధరల ప్రకారం దేశంలోనే అత్యుత్తమ ఆర్థిక వృద్ధిని కనబరిచింది. రాష్ట్రం సాధించిన 8.21 శాతం వృద్ధి రేటు దేశంలోని ప్రధాన రాష్ట్రాలలో రెండవ అత్యధికం. ఈ విషయాన్ని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ తాజాగా విడుదల చేసిన తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ జాబితాలో మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడు 9.69 శాతం వృద్ధి రేటుతో మొదటి స్థానంలో కొనసాగుతోంది. అయితే, ఆంధ్రప్రదేశ్ సాధించిన ఈ గణనీయమైన వృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక సానుకూల సంకేతంగా నిలుస్తోంది. ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ తన ఆర్థిక వృద్ధి పథంలో స్పష్టమైన మెరుగుదలను కనబరిచింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో (2023-24) నమోదైన 6.19 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2.02 శాతం అధికంగా, అంటే 8.21 శాతం వృద్ధిని నమోదు చేయడం విశేషం. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వేగంగా పుంజుకుంటున్నదనడానికి నిదర్శనం. ఇక ప్రస్తుత ధరల విభాగంలో రాష్ట్ర వృద్ధి రేటు మరింత ఎక్కువగా, 12.02 శాతంగా నమోదైంది. ఇది ద్రవ్యోల్బణం, ఇతర ఆర్థిక అంశాల ప్రభావాన్ని సూచిస్తుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక వృద్ధి రేటులో దేశంలోనే రెండో స్థానానికి చేరుకోవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తన అధికారిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. "ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్" అంటూ ఆయన తన ఆనందాన్ని ప్రజలతో పంచుకున్నారు. గతంలో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక సవాళ్ల నుండి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్మాణాత్మక చర్యల ఫలితంగానే ఈ స్థాయి వృద్ధి సాధ్యమైందని ఆయన గట్టిగా విశ్వాసం వ్యక్తం చేశారుఈ అద్భుతమైన విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలందరి సమష్టి కృషి, విజయంగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రజలకు తన హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో బంగారు భవిష్యత్తును నిర్మించుకోవడం కోసం అందరూ కలిసి ఐక్యంగా ప్రయాణం కొనసాగిద్దామని ఆయన ఉద్బోధించారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన పాలనా విధానాలు ప్రజల నిరంతర సహకారం ఈ అసాధారణ ఫలితాన్ని అందించాయని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధిని సాధించి, రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన ఈ తాజా నివేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సరైన మార్గంలో పయనిస్తోందని స్పష్టంగా తెలియజేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న అభివృద్ధి, సమర్థవంతమైన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని ఈ వృద్ధి గణాంకాలు నిరూపిస్తున్నాయి. ఈ వృద్ధి రేటు రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడానికి , ఉపాధి అవకాశాలను పెంచడానికి దోహదపడుతుందని భావిస్తున్నారు.

# పవన్ అలా ముందుకు...



విజయవాడ : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు బాటలు మెరుగుపర్చుకుంటున్నారు. అన్ని సామాజికవర్గాలను కలుపుకుని వెళుతూ తన లక్ష్యాన్ని ఆయన నిర్దేశించుకున్నట్లే కనపడుతుంది. తనకు ఇంతటి విజయాన్ని అందించిన కాపు సామాజికవర్గంతో పాటు అభిమానుల ఆశలు నీరుగార్చకుండా కొంత ఆలస్యమయినా అనుకున్న టార్గెట్ ను రీచ్ అవ్వడానికి ఒక మార్గాన్ని రూపొందించుకుంటున్నారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. ఇటు కాపు సామాజికవర్గం, అటు కమ్మ సామాజికవర్గంతో పాటు బీసీ ఓటర్లతో పాటు అన్ని వర్గాలను తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు పవన్ కల్యాణ్ చేస్తున్నట్లే కనిపిస్తుంది.ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నుంచి ఫుల్లు సపోర్టు పవన్ కల్యాణ్ కు ఉంది. మోదీ నుంచి కింది స్థాయి నేతల వరకూ పవన్ కల్యాణ్ ను అభిమానిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తక్కువ సార్లు ఢిల్లీకి వెళుతూ వారితో సత్సంబంధాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటూ ఫ్యూచర్ లో తనకు అండగా నిలబడేందుకు అన్ని రకాలుగా ఒక్కొక్క మెట్టును పేర్చుకుపోతున్నారు. బీజేపీ కూడా పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడాలని గట్టిగా అనుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాదు. ఇప్పుడు కాకుండా అవసరమైన సమయంలో పవన్ ను సీఎం పదవి ఎక్కించాలన్న ఉద్దేశ్యంతో కమలనాధులున్నారు.పవన్ కల్యాణ్ కూడా నిదానంగా మెట్లను పేర్చుకుపోతున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పుడు అందరి మనిషిలా కనిపిస్తున్నారు. ఇటు తెలుగుదేశం పార్టీ క్యాడర్ తో పాటు మిగిలిన సామాజికవర్గాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఫ్యూచర్ సీఎంగా అడుగులు వేస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఒకవైపు హిందుత్వాన్ని భుజానకెత్తుకున్నారు. సనాతన ధర్మం పేరుతో పవన్ కల్యాణ్ అటు బీజేపీ మనసును దోచుకోవడమే కాకుండా ఇటు హిందుత్వ నినాదాన్ని అందుకుని తనకంటూ ఒక ప్రత్యేక ఓటు బ్యాంకును ఏర్పాటు చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకున్నా ఆయన గోల్ మాత్రం ముఖ్యమంత్రి పదవి అనేలా వ్యవహార శైలి కనిపిస్తుంది. తాజాగా భద్రాచలం రామయ్య కల్యాణానికి హాజరు కావడం కూడా అందులో భాగమేనంటున్నారు.కమ్మ సామాజికవర్గం కూడా చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ ను మాత్రమే ముఖ్యమంత్రిగా కోరుకుంటారు. జగన్ ను ఎట్టిపరిస్థితుల్లో వారు అంగీకరించే పరిస్థితి ఉండదు. ఆర్థికంగా, సామాజికపరంగా, ఎన్ఆర్ఐల నుంచి పారిశ్రామికవేత్తలు, సినీ పెద్దల వరకూ చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ కు ముఖ్యమంత్రి పదవి రావాలని కోరుకుంటారు. ఇక ఇటు కాపు సామాజికవర్గం, అటు అభిమానుల బలమైన కోరిక పవన్ సీఎం కావడమే. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. గిరిజనులు, దళితులు, బలహీనవర్గాల ప్రతినిధిగా పవన్ కల్యాణ్ తనను తాను మలచుకుంటూ పోతున్నారు. అయితే సుదీర్ఘ కాలం పాటు వేచి చూసైనా పవన్ కల్యాణ్ తన గోల్ ను చేరే అవకాశాలు మాత్రం లేకపోలేదు.

# గర్భం కాని గర్భం... 9 నెలల తర్వాత అసలు రహస్యం

రాజమండ్రి : అమ్మా.. అనే పిలుపు మహిళల జీవితంలో ఎంతో అమూల్యమైనది. అమ్మతనంతోనే తమ జీవితం పరిపూర్ణమవుతుందని ఎంతో మంది మహిళలు నమ్ముతారు. అయితే, ప్రస్తుతమున్న కాలంలో అమ్మతనం అనేది చాలా మంది మహిళలకు అంత సులువుగా దొరకట్లేదు. సంతానలేమి సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. పెళ్లైన ఎన్నో జంటలు సంతానం కోసం ఏళ్లపాటు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇదే పరిస్థితి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలానికి చెందిన ఓ మహిళకు ఎదురైంది. పెండ్లి జరిగి ఏళ్లు గడుస్తున్నా గర్భం దాల్చకపోవటంతో ఇరుగుపొరుగులు, ఇంట్లోవాళ్ల మాటలు భరించలేక ఆ మహిళ ఎవ్వరూ ఊహించని సాహసానికి ఒడిగట్టింది. దీంతో తొమ్మిది నెలలు మానసిక యాతన అనుభవించింది.దేవీపట్నం మండలంకు చెందిన జంటకు పెళ్లి జరిగి తొమ్మిదేళ్లు అయినా సంతానం కలగలేదు. దీంతో మహిళ సంతానలేమి కారణంగా సూటిపోటి మాటలు ఎదర్కోక తప్పలేదు. వారి మాటలను భరించలేక పోయిన మహిళ గర్భం దాల్చానంటూ అందరినీ నమ్మించింది. ప్రతినెలా భర్తతో కలిసి రాజమహేంద్రవరం ఆస్పత్రికి వెళ్లేంది. భర్తను బయటే ఉంచి వైద్యురాలి వద్దకు వెళ్లేది. గర్భం దాల్చడానికి తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి మాట్లాడి వెళ్లిపోతుండేది. భర్తకు, అత్తింటిలోని వారికి మాత్రం వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పేది.నెలలు గడుస్తుండటంతో గర్భిణిలా కనిపించేందుకు చీర లోపల ఒత్తుగా దుస్తులు అమర్చుకునేది. తొమ్మిది నెలలు నిండడంతో ఈనెల 3న భర్త, అత్తతో కలిసి రాజమహేంద్రవరం ఆసుపత్రికి ప్రసవం కోసమని వెళ్లింది. అక్కడ ఏం చేయాలో ఆమెకు పాలుపోలేదు. దీంతో ఆ మహిళ మరో కొత్త ప్లాన్ వేసింది. ఆస్పత్రి వద్దకు వెళ్లాక వెంటనే వస్తానని చెప్పి భర్త, అత్తకు దూరంగా వెళ్లింది. ఎంతసేపటికి భార్య రాకపోవటంతో ఆస్పత్రి వద్ద, చుట్టుపక్కల ప్రాంతాల్లో భర్త, అతని తల్లి వెతికారు. ఆచూకీ దొరక్కపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించిగా మహిళ ఓ ఆటోలో వెళ్లినట్లు గుర్తించారు. చివరకు కాకినాడలో ఉన్నట్లు తెలుసుకొని భర్త, అత్త అక్కడి వెళ్లి ఆమెను ప్రశ్నించారు. అక్కడ ఆస్పత్రిలో ప్రసవానికి భయపడి వచ్చేశానని.. స్నేహితురాలి సూచనతో ప్రసూతి కోసం కాకినాడ జీజీహెచ్ లో చేరగా, కవలలు జన్మించారని చెప్పింది. కానీ, పుట్టిన వెంటనే ఆ పిల్లలను ఎవరో ఎత్తుకెళ్లారని చెప్పింది. దీంతో అనుమానం వచ్చి పోలీసులు లోతుగా విచారించగా అసలు విషయం బయటకు వచ్చింది.పెండ్లి జరిగి తొమ్మిదేళ్లు అయినా సంతానం లేకపోవటంతో ఇరుగుపొరుగులు, ఇంట్లో వాళ్ల మాటలు భరించలేక గర్భం దాల్చానంటూ మహిళ అబద్ధం ఆడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అత్తింటివారికి, భర్తతోపాటు సదరు మహిళకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించేశారు. అయితే, గర్భందాల్చకపోయినా లోకం నిందలకు భయపడి గర్భందాల్చినట్లుగా అందరినీ నమ్మించేందుకు ఆ మహిళ తొమ్మిదినెలలు మానసిక యాతన అనుభవించింది.

# 15 తర్వాత అమరావతికి మోడీ...

అమరావతి : గత టీడీపీ ప్రభుత్వంలో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ప్రధాని మోదీ.. పిడికెడు మట్టి, చెంబుడు నదీ జలాలను తీసుకొచ్చారు. నిధులిస్తారనుకుంటే, నీళ్లు, మట్టి మాత్రమే ఇచ్చారంటూ అప్పట్లో ఓ రేంజ్ లో సెటైర్లు పేలాయి. ఆ తర్వాత టీడీపీ, బీజేపీకి మధ్య వైరం మొదలు కావడంతో ఆ ప్రహసనాన్ని టీడీపీ నేతలే తీవ్రంగా తప్పుబట్టారు. మళ్లీ ఇప్పుడు అదే సీన్ రిపీట్ కాబోతోంది. ఈనెల 3వ వారంలో అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ రాబోతున్నారు. కనీసం ఈసారయినా ఆయన నిధులు తెస్తారా.. అమరావతికి, ఏపీకి ఏదైనా శుభవార్త చెబుతారా అనేది వేచి చూడాలి.ఈనెల మూడో వారం లేదా, నాలుగో వారంలో ప్రధాని మోదీ అమరావతికి వస్తారని తెలుస్తోంది. అధికారికంగా ఈ పర్యటన ఇంకా ఖరారు కాలేదు. అయితే ప్రధాని మోదీ రాక కోసం ప్రభుత్వం ఆల్రెడీ ఏర్పాట్లు చేస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవాన్ని ఆయన చేతుల మీదుగా మొదలు పెట్టడానికి ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ కార్యక్రమానికి లక్షమంది హాజరయ్యేలా, భారీ ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నారు. వెలగపూడి సమీపంలో రాష్ట్ర సచివాలయం వెనక ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. 250 ఎకరాల్లో సభ ఏర్పాట్లు చేస్తున్నారు. సభాప్రాంగణానికి చేరుకోడానికి 8 మార్గాలను గుర్తించారు, ఆయా మార్గాలకు ఇన్ చార్జ్ లను నియమించి అన్నీ పక్కాగా జరిగేలా చూస్తున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మూడు రాజధానుల కాన్సెప్ట్ పూర్తిగా పక్కనపడిపోయినట్టయింది. ఏపీకి ఏకైక రాజధాని అమరావతి అని తేలిపోయింది. వైసీపీ కూడా మూడు రాజధానుల నిర్ణయాన్ని అటకెక్కించేసిందని అర్థమవుతోంది. ఆ మధ్య శాసన మండలిలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కూడా మూడు రాజధానుల విషయంలో తాము ఆలోచించుకోవాల్సి ఉందన్నారు. అమరావతిని కాదంటే ఫలితం ఎలా ఉంటుందో జగన్ కి తెలిసొచ్చిందని టీడీపీ నేతలు అంటున్నారు. ఒకరకంగా జగన్ కూడా తన మూడు రాజధానుల నిర్ణయాన్ని పక్కనపెట్టేసినట్టేనని తేలిపోయింది. ఈ దశలో అమరావతి నిర్మాణాన్ని తిరిగి భుజానికెత్తుకున్నారు సీఎం చంద్రబాబు. ప్రపంచంలోనే గొప్ప రాజధానిగా అమరావతికి గుర్తింపు తెస్తామంటున్నారు.2014లో తొలిసారి ప్రధాన మంత్రి అయిన తర్వాత ఏపీ రాజధాని అమరావతికి మోదీ శంకుస్థాపన చేశారు. ఉద్దండరాయునిపాలెంలో రాజధాని నగర నిర్మాణానికి 2015 అక్టోబరు 22న విజయదశమి నాడు ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కొంతమేర పనులు జరిగినా అనుకున్న టైమ్ కి అవి పూర్తి కాలేదు.

2019లో ప్రభుత్వం మారడంతో అమరావతి నిర్మాణ పనులు ఆగిపోయాయి. జగన్ మూడు రాజధానుల వ్యూహం తెరపైకి తెచ్చారు. దీంతో అమరావతిని పక్కనపెట్టారు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి పనుల్లో పురోగతి కనపడుతోంది. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి తిరిగి ప్రధాని మోదీనే ఆహ్వానించారు సీఎం చంద్రబాబు. మోదీతో కొత్త నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయిస్తారు.అమరావతి నిర్మాణానికి ఈసారి 15వేల కోట్ల రూపాయలు నిధులిస్తామని కేంద్రం చెప్పింది. ఇందులో కొంత అప్పు, మరికొంత గ్రాంట్ రూపంలో రానుంది. అయితే ఆ అప్పు కూడా తిరిగి చెల్లించే అవసరం లేకుండా కేంద్రం రుణమాఫీ చేస్తుందని రాష్ట్రం ఆశిస్తోంది. ఈ దశలో అమరావతికి వస్తున్న ప్రధాని మోదీ.. మరిన్ని నిధులకు హామీ ఇస్తారేమో చూడాలి. కేంద్రంలో బీజేపీకి పూర్తి స్థాయి మెజార్టీ లేని ఈ సమయంలో కూటమిలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉన్న ఈ టైమ్ లో ఏపీకి కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా వరాలు ప్రకటిస్తుందనే అంచనాలున్నాయి.

# ఆక్వారంగం.... సాయం కోసం ఎదురు చూపులు

ఏలూరు : అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. రైతుల పరిస్థితిని వివరిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు చంద్రబాబు లేఖ రాశారు. ట్రంప్ విధిస్తున్న అడ్డగోలు సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు.రాష్ట్ర జీడీపీలో ఆక్వా రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. భారత దేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా 27శాతం దిగుమతి సుంకం విధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. వీటిలో రొయ్యలే 92శాతం వాటాను కలిగున్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత దేశంపై 27శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు.ఇక ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10శాతం సుంకమే విధించింది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ వారికి అనుకూలంగా మారుతుందన్నారు. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ రెయిలింగ్ డ్యూటీ భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్, భారత్ దేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20శాతం ఉంటుంది.అమెరికా విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా వెళ్లే అన్ని ఎగుమతులపైన ఈ భారం పడుతుందని అభిప్రాయపడ్డారు చంద్రబాబు. గతంలో వచ్చిన ఆర్డర్స్ కు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి కోల్డ్ స్టోరేజ్ పోట్లలో ఉన్నాయి. కొత్త నిబంధనల వల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతుంది.యూరోపియన్ యూనియన్ లో భారతీయ ఎగుమతిదారులు 50శాతం తనిఖీ రేట్లు, 4 నుంచి 7 శాతం దిగుమతి సుంకంతో సహా నాన్ టారిఫ్ అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నం వంటి దేశాలు యూరోపియన్ యూనియన్ తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్ ను ఆక్రమిస్తున్నాయని తెలిపారు చంద్రబాబు.ఇక వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారత్ నుంచి సీ ఫుడ్స్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే, ఇప్పుడు అంతిమ ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్స్ ల కారణంగా ఆ దేశాలు కూడా మనకిచ్చిన ఆర్డర్స్ ను రద్దు చేసుకున్నాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజ్ లు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంటను ఎక్కడ ఉంచాలో కూడా తెలియడం లేదని గందరగోళమైన పరిస్థితిలో రైతాంగం ఉందని తెలిపారు. మరోవైపు 27శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడాన్ని ఎగుమతిదారులు నిలిపేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయన్నారు చంద్రబాబు

# ప్రవీణ్ కేసు.. కొత్త మలుపులు..



రాజమండ్రి : పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం విషయంలో క్రమక్రమంగా మీడియా, సోషల్ మీడియా హడావిడి కాస్త తగ్గింది. ఆందోళనకారులు కూడా కాస్త చల్లబడ్డారు. అయితే అప్పటికే జరగాల్సిందంతా జరిగిపోయింది. సోషల్ మీడియాలో ఎవరికివారు విశ్లేషకులైపోయారు. అది ప్రమాదం కాదు, హత్యేనంటూ తీర్మానించేశారు. ఆ హత్య ఎలా జరిగిందో కూడా వివరిస్తున్నట్టుగా మాట్లాడారు. ప్రవీణ్ పగడాల సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చేంత వరకు మీడియా, సోషల్ మీడియాలో అది ప్రమాదం కాదు, హత్యేనంటూ హోరెత్తిపోయింది. కానీ సీసీ టీవీ ఫుటేజీలు బయటపడిన తర్వాత ఈ కేసులో చిక్కుముడులు ఒక్కొక్కటే వీడుతున్నాయి. పోలీస్ విచారణపై తమకు నమ్మకం ఉందని ఎక్కువగా స్పందించవద్దని కుటుంబ సభ్యులే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వరుస కేసులు నమోదవడం విశేషంప్రవీణ్ పగడాల మరణం తర్వాత సోషల్ మీడియాలో హేట్ స్పీచ్ వైరల్ గా మారింది. కొంతమంది తీవ్రంగా స్పందించారు. మతాలను మధ్యలోకి తీసుకొచ్చారు. గతంలో వార్నింగ్ లు ఇచ్చినవారే ఇప్పుడు చంపేసి ఉంటారని అనుమానించారు. సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చిన తర్వాత కూడా ఇది ముమ్మాటికీ హత్యనంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ చేసిన వ్యాఖ్యల్ని పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. అది హత్యే అయితే అందుకు మీ దగ్గరున్న ఆధారాలు చూపండి అంటూ నోటీసులిచ్చారు. హర్షకుమార్ కూడా తగ్గేది లేదన్నారు. అసలు అది హత్య కాదంటూ మీ దగ్గర ఉన్న ఆధారేంటో చూపెట్టాలన్నారు. తాను రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా వివరాలు రాబడతానని చెబుతున్నారు.హర్షకుమార్ సంగతి పక్కనపెడితే.. క్రిస్టియన్ సామాజిక వర్గం నుంచి కూడా కొంతమంది పాస్టర్లు, ఇతర సంఘాల నేతలు ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన మృతి విషయంలో ఏపీ పోలీసులు నిజాలు దాచిపెడుతున్నారని కూడా ఆరోపించారు. సోషల్ మీడియాలో వీడియోలను పోస్ట్ చేశారు. ఈ ఆరోపణలన్నిటినీ పోలీసులు నిశితంగా గమనించారు. అసత్య ప్రచారం చేయొద్దని, మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దని గతంలోనే పోలీసులు విజ్ఞప్తి చేశారు. అయినా కూడా కొంతమంది మరింత దూకుడుగా వ్యవహరించారు. అప్పటికప్పుడు పోలీసులు సంయమనం పాటించారు. ప్రవీణ్ పగడాల మృతిపై ఆందోళనలు కాస్త సద్దుమణిగిన తర్వాత ఆరోపణలు చేసిన వారిపై దృష్టి పెట్టారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన వారిపై కూడా వారు ఫోకస్ పెంచారు. వారందరికీ ఇప్పుడు నోటీసులిస్తున్నారు. ఆయన మృతి విషయంలో ఏమైనా కొత్త విషయాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలంటున్నారు. అదే సమయంలో మరింత దూకుడుగా వ్యవహరించి, తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు కేసులు పెట్టారుప్రవీణ్ మరణంపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రజల్ని రెచ్చగొడుతున్నారనే ఆరోపణలపై తాజాగా ఇద్దరిపై కేసులు పెట్టారు పోలీసులు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాకు చెందిన పాస్టర్ అజయ్ పై తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. వైసీపీ క్రైస్తవ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ బెన్నిలింగంపై కూడా కేసు నమోదైంది.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## వరి కొనుగోలు కేంద్రాలు రైతన్నలకు వరం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 08.

యాసంగిలో రైతులు వారి సాగుచేసిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు దౌల్తాబాద్ సొసైటీ ద్వారా దొమ్మాటలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సహకార సంఘం కార్యదర్శి మల్లేశం, గ్రామ మాజీ సర్పంచ్ పూజిత వెంకటరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ పంజాల మల్లేశం గౌడ్ తదితరు కలిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పరిధాన్యాన్ని నేరుగా ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని వారు పేర్కొన్నారు. దళాలను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం గ్రామ గ్రామాన ఐకెపి సెంటర్ల ద్వారా కోనుగొలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వారు గుర్తు చేశారు. మొదటి దశ వేసిన వరి కోతలు కోతదశకు వచ్చేయని రైతులు వెంటనే కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం 500 బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు షబ్బీర్, కనుకయ్య, స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కాసిం, బొర్రోళ్ళ స్వామి, ఈరన్న గారి శంకర్, రాజు, రాములు, శ్రీనివాస్ రెడ్డి, నర్రా ఎల్లయ్య, గొల్ల మహేష్, కరుణాకర్, మల్లేశం, బుధయ్య, స్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ... పేద వర్గాలకు ఒక వరం లాంటిది

## ప్రతి పేదోడు కన్న కలలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**గజ్వేల్:08 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ సంక్షేమ పథకం కాదని, పేద వర్గాలకు ఒక వరం లాంటిదని సిద్దిపేట డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లోని మాజీ వార్డు సభ్యులు గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ గృహంలో రేషన్ సన్న బియ్యంతో వండిన అన్న%శీ% లబ్ధిదారులతో కలిసి బుజించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత వర్గాలు భుజించే సన్న బియ్యం పేద వర్గాలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుండగా, దేశంలో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే సాధ్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అయితే ఈ నెలాఖరులో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డుల పంపిణీ జరగబోతుండగా, మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి ఆశీర్వదించాలని చెప్పారు. దేశంలోనే తొలి ప్రయత్నంలోనే సీఎం రేవంత్ రెడ్డి వివిధ పథకాలను ప్రారంభించి సక్సెస్ అవుతుండడం ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నట్లు ఎద్దేవా చేశారు. దొడ్డు బియ్యం పంపిణీ దుర్వినియోగం అవుతున్నట్లు ఆరోపణల నేపథ్యంలో గొప్ప పథకాన్ని చేపట్టగా, అధికారం చేపట్టిన కేవలం 16 నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డి పేద వర్గాల దైవంగా నిలిచినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని ఇప్పుడు చేసే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని, ప్రజలను మభ్యపెట్టి మోసగించడం తమకు ఎన్నడూ వర్తించదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదోడు కన్న కలలను నిజం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గుంటుకు మల్లేశం, ఆంజనేయులు, సమీర్, మొనగారి రాజు, రాములు గౌడ్, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, పూడేం సారిక శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ సిద్దిపేట జిల్లా టైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్



గజ్వేల్:08 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని సోమవారం రోజున సాయి జి డి ఆర్ హై స్కూల్ లో టైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 32 మంది విద్యార్థులు పాల్గొని యెల్లో బెల్ట్ పొందడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంతోష్ గుప్తా, దేశబోయిని నర్సింహులు,సిద్దిపేట జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు పాల్గొని విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది, టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ సిద్దిపేట్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిణీ, విద్యార్థులు మరియు యువకులు మీరు నేర్చుకున్న ఓలంపిక్ రికాగ్నైస్డ్ టైక్వాండో విద్యకు సంబంధించిన సర్టిఫికెట్ మీయొక్క భవిష్యత్తులో ఉపయోగపడుతుంది.కావున ఈ క్రీడని ప్రతి ఒక్కరు తప్పకుండా నేర్చుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పోయిల ఆంజనేయులు, ట్రెజరర్ కుంట సత్యం, మాస్టర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# భక్తులకు అన్నదాన కార్యక్రమం



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 08.

రాయపోల్ మండల పరిధిలోని మంతూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో హెూమం మహెూత్సవం సందర్భంగా వేద పండితులతో అంగరంగ వైభవంగా మంగళవారం వేద మంత్రోత్సవాలతో నిర్వహించడం జరిగింది. ఈ హెూమ కార్యక్రమంలో సుమారుగా 60 మంది పాల్గొన్నారు. అనంతరం పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ దంపతులు, సిద్దంకి ప్రభాకర్ రెడ్డి ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు కలిసిమెలిసి పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సిబ్బంది మాట్లాడుతూ గ్రామ దేవత అయిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి అనుగ్రహం, ఆశీర్వాదం గ్రామ ప్రజల మీద ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు, అష్ట ఐశ్వర్యాలతో అమ్మవారి అనుగ్రహం గ్రామ ప్రజల మీద ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులకు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ

## లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే



ఎల్లారెడ్డి ఏప్రిల్ 08 ప్రజా కలం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పేద ప్రజలకు అందజేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మంగళవారం ప్రారంభించారు. అనంతరం మండలంలోని రుద్రారం గ్రామంలో లబ్ధిదారుడు సాయిలు ఇంట్లో సన్న బియ్యంతో వండిన భోజనాన్ని ఆరగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. నేడు సాయిలు ఇంట్లో భోజనం చేయడం ఎంతో సంతృప్తి కరంగా ఉందని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి నాణ్యమైన బియ్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం ఆర్డిఓ మన్నే ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఎల్లారెడ్డి మండలంలోని ప్రతి అర్హత కలిగిన లబ్ధిదారుడికి సన్న బియ్యం నిరంతరంగా అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ఈ పంపిణీలో పారదర్శకతకు మేము అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. చివరగా లబ్ధిదారుడు సాయిలు మాట్లాడుతూ గతంలో మేము సన్న బియ్యం మార్కెట్‌లో కొనుగోలు చేసేవాళ్లమని, ఇప్పుడు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుండటం వల్ల మా కుటుంబానికి పెద్ద ఉపశమనం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. మా ఇంట్లో ఎమ్మెల్యే, ఆర్డీవో, ఇతర అధికారులు భోజనం చేయడం ఎంతో గర్వంగా ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రేమ్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిన్నారుల ఆరోగ్యమే ధ్యేయంగా

# ఉచిత గుండె ఆరోగ్య పరీక్షలు



గజ్వేల్:08 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ఉచిత గుండె ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని కొండపాక సత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ హార్ట్ కేర్ అండ్ రీసెర్చ్ ట్రస్ట్ ఆఫీసర్ జగన్నాథ శర్మ తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో గజ్వేల్ లో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 120 మంది విద్యార్థులకు ఉచిత గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపాక ట్రస్ట్ ఆఫీసర్ జగన్నాథ శర్మ మాట్లాడుతూ సత్యసాయి ట్రస్ట్ ద్వారా దేశంలో నాలుగు ప్రాంతాల్లో చిన్నారుల హృదయ ఆరోగ్య సంరక్షణ కోసం సేవలందిస్తున్నట్లు తెలిపారు. సరస్వతి విద్యాపీఠం సూచన మేరకు గజ్వేల్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో విద్యార్థులకు గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. తమ ట్రస్టు ద్వారా ఇప్పటివరకు 30 వేల మంది చిన్నారులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి గుండె ఆపరేషన్లు చేసినట్లు తెలిపారు. చిన్నారులకు గుండె వైద్య పరీక్షలు ఆపరేషన్లు అవసరమైతే తమ ట్రస్ట్ ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి సాంబశివరావు, ట్రస్టు నిర్వాహకులు విశ్వనాథ్,డాక్టర్ గణేష్ నర్సింగ్ సిబ్బంది, పాఠశాల ప్రధానాచార్యులు హరిణ పవన్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి విజిలెన్స్ కు చేరిన అక్రమ కట్టడాల చిట్టా

మల్కాజిగిరి,ఏప్రిల్ 08 (ప్రజా కలం ప్రతినిధి)
మల్కాజిగిరి నియోజకవర్గంఉ లోని గౌతమ్ నగర్ (141)డివిజన్ పరిధి సంజయ్ నగర్ రహదారిలో ఓ కాలేజీ పక్కన వెలుస్తున్న అక్రమ కట్టడం విజిలెన్స్ అధికారుల చేతికి చేరినట్లు సమాచారం.ఇక వివరాల్లోకి వెళితే గౌతమ్ నగర్ డివిజన్ లోని సంజయ్ నగర్ ప్రధాన రహదారిపై వెలుస్తున్న అక్రమ కట్టడం వెనుక ఉన్న అధికారుల లంచగొండితనం పై విచారణ జరిపించాలని కొందరు జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సామాన్యుడి పై విరుచుకుపడి నోటీసులతో బెదిరించి అక్రమంగా సంపాదించుకునే టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమంగా నిర్మిస్తున్న వాణిజ్య సముదాయాలపై మాత్రం మౌనం వహిస్తున్నారు.దీనికి ఉదాహరణ ఈ అక్రమ కట్టడం,రెండు వేరువేరు పర్మిషన్ లను తీసుకోని ఒకే దగ్గర నిర్మాణం చేయడమే కాకుండా అదనపు అంతస్తులు వాణిజ్య సముదాయం కోసం నిర్మించడం దీనిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరం.ఎక్కడో సర్కిల్ సరిహద్దులో కాకుండా జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయానికి కూతబెట్టు దూరంలో ఉన్న ఈ అక్రమ నిర్మాణం జిహెచ్ఎంసి అధికారులకు కనిపించడం లేదా,దీనిపై చర్యలు ఎందుకు తీసుకుంట లేరని పలువురు ప్రశ్నిస్తున్న కూడా టౌన్ ప్లానింగ్ అధికారులకు చీమ కూడా కుట్టినట్టు లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.రెండు వేరు వేరు ప్లాట్లు ఒక ప్లాటుకు రోడ్డు లేకున్నా డబ్బులకు లాలుచి పడి పర్మిషన్లు ఇచ్చారని పెద్ద ఎత్తున స్థానికులలో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఈ నిర్మాణానికి సంబంధించి తేదీన 400710/%+వీజ/8646/2024 11-06-2024, 394483/+వీజ%/7428/2024, తేదీన 16-05-2025 ఇలా వేరువేరు తేదీలలో పర్మిషన్లు ఉన్న నిర్మాణం ఒకే దగ్గర చేపడుతున్న అధికారులు చూసి చూడనట్లు ఉన్న విషయం స్థానికంగా ఉండే కొందరు సామాజికవేత్తలు విజిలెన్స్ కు ఫిర్యాదు చేసినట్టు సమాచారం ఇంత బహిరంగంగా అక్రమ నిర్మాణాలు జరిగి అధికారులు లంచాలు దండుకుంటుంటే విజిలెన్స్ వారు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.






## అరుణ జ్యోతి యూత్ అసోసియేషన్ కమిటీ వారికి దళిత అవార్డు లు

మల్కాజిగిరి,ఏప్రిల్08(ప్రజా కలం ప్రతినిధి)
మల్కాజిగిరి అరుణ్ జ్యోతి యూత్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు బాల నరసింహ,ప్రధాన కార్యదర్శి అలురి సాయి, పోసేయ్య,యం.నరసింహ,జె. నరసింహ లకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా విజిలెన్స్ కమిటీ సభ్యులతో కలిసి దళిత రత్న అవార్డులను అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 వినాయక్ నగర్ లోని అంబేద్కర్ గుట్టపై అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావు జయంతులు, వర్ధంతులు నిర్వహించడంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు ఈ అవార్డు అందించారని చెప్పారు.

# అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ నిర్మాణం

హైదరాబాద్, ఏప్రిల్ 08 (ప్రజాకలం ప్రతినిధి):
గ్రేటర్ **హైదరాబాద్** లో ఖాళీ స్థలం కనిపిస్తే చాలు గద్దెల్లా తన్నుకుపోవడం సర్వసాధారణం. ఇక అధికారం చేతిలో ఉంటే ఎలా ఉంటుందో ఒకసారి అర్థం చేసుకోవాలి. ఇదిగో ఇక్కడ చూస్తున్న బిల్డింగు ఓ అధికారి నిర్మించారు స్వయంగా డిప్యూటీ ఎమ్మార్వో గా పనిచేస్తున్న తాను నియమాలను తుంగలో తొక్కి ఐదు అంతస్తుల మేడను నిర్మించి తన ప్రాబల్యాన్ని చాటుకున్నారు. కేవలం జి ప్లస్ టు మాత్రమే అనుమతి ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నియమాలను నిబంధనలు తుంగలో తొక్కి తాను ఒక అధికారిని అని అనే ఇలా నిర్మాణ కార్యక్రమం చేపట్టి జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొట్టింది. కూకట్పల్లి జోనల్ ఆఫీస్ కి కూతవేటు దూరంలో ఉన్న హైదరనగర్ లోని ధర్మారెడ్డి కాలనీలో ఈ ఐదంతస్తుల భవనాన్ని నిర్మించారు. హౌస్ నంబర్ 16-2-94/12లో ఈ నిర్మాణం చేపట్టారు. జిహెచ్ఎంసి లో ఇంటి నిర్మాణము చేపట్టాలంటే అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి. కానీ కూకట్పల్లి



ధర్మారెడ్డి కాలనీలో నిర్మించిన ఈ భవనానికి కేవలం రెండు ఫ్లోర్లకు మాత్రమే అనుమతి ఉంది మిగతా మూడు ఫ్లోర్లకు అనుమతి లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా పని పూర్తి చేసి చేతులు దులుపుకున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇలా అక్రమంగా నిర్మాణం చేపట్టినప్పటికీ స్థానిక జోనల్, సర్కిల్, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి, ఎందుకంటే తాను డిప్యూటీ ఎమ్మార్వో పని చేస్తూ ఈ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ నిర్మాణాలను నాగ జ్యోతి పూర్తిస్థాయిలో చేపట్టిందని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు 2021 ఏడాదిలో భవన నిర్మాణానికి అనుమతులు లభించింది.. అక్రమ నిర్మాణాలకు చెక్కపెట్టాల్సిన అధికారులు నిద్రమత్తు వీడి అక్రమార్కుల ఆగడాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని గ్రేటర్ హైదరాబాద్ అధికారులను కోరుతున్నారు. కూకట్పల్లి జోనల్ కమిషనర్ ఇప్పటికైనా ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీరామ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

గజ్వేల్:08 మార్చి 2025( ప్రజా కలం ప్రతినిధి)
గజ్వేల్ పట్టణంలోని శ్రీరామ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ఉత్సవ సన్నాహక కమిటీ తెలిపింది. ఈ మేరకు మంగళవారం సీతారామ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల కమిటీ సమావేశం అయింది. ఉత్సవాల్లో భాగంగా కల్యాణోత్సవం రథోత్సవం నిత్యాన్నదానం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టడానికి నిర్ణయించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు




కాల్వ శ్రీధర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఎన్సీ రాజమౌళి, గాడి పల్లి భాస్కర్, వేద పండితులు రాజశేఖర్ శర్మ, ఆలయ వంశపారంపర్య అర్చకులు శ్రీనివాసచార్యులు, మటం శివకుమార్ నంద బాలశర్మ, సన్నాహక కమిటీ సభ్యులు నర్సింగరావు, కొమురవెల్లి శంకరయ్య, బొగ్గుల సురేష్, కొన్ని రాజిరెడ్డి, నేతి చిన్న శ్రీనివాస్, జంగం రమేష్, బాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్న బిజెపి

### జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్చార్జ్ వినోద్ కుమార్ డిసిసి అధ్యక్షులు రాష్ట్ర చల్లా నర్సింహా రెడ్డి

**బాలాపూర్, ఏప్రిల్ 08, (ప్రజా కలం)**
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్పేట్ లోని కనక దుర్గ హాల్ లో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇన్చార్జ్ వినోద్ కుమార్, డిసిసి అధ్యక్షులు రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ తీగల అనిత రెడ్డి పాల్గొన్నారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఈ కార్యక్రమ రాష్ట్ర ఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్ల ఆదేశాల మేరకు కార్యక్రమ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో, ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ హింసలేని స్వతంత్ర పోరాటంలో విజయం సాధించిన భారతదేశం, నేడు మత విద్వేషాలకు బీజేపీ ప్రభుత్వం పునాది వేస్తోంది అని వారు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని అడుగడుగునా అవహేళన చేస్తున్నది మోదీ ప్రభుత్వం అని వారు స్పష్టంచేశారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ ప్రజల హక్కులను హరించే కుట్రలో భాగమే అంబేద్కర్ గారిని అవమానించడం అని స్పందించారు. దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాజ్యంగాన్ని పరిరక్షిస్తుందని వారు సభా ముఖంగా తెలిపారు.దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ, కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ గారి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారత దేశం బలమైన రాజ్యంగా విలువలతో కూడిన అభివృద్ధి చెందిన దేశం భారత దేశం అని తెలియజేశారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజల్లో సమానత్వం, సౌభ్రతుత్వం పట్ల పాదయాత్ర చేసి దేశ ప్రజలను చైతన్యవంతం చేశారు మరియు గడిచిన 11 ఏళ్లుగా రాజ్యాంగాన్ని, రాజ్యంగా విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నంగా బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిపై చేసిన ప్రసంగం పై దేశవ్యాప్తంగా ప్రశ్నించాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిద్ధల దశరథ, పందు గౌడ్,మాజీ కార్పొరేటర్ బాల్ రెడ్డి , బాలమణి ,ఎంపిటిసి అనిల్ గౌడ్, సురేందర్ రెడ్డి, బిచ్చయ్య నాయక్,కుమార్, వెంకటేష్,శ్రీనివాస్, సిద్దేశ్వర చారి, ఓం ప్రకాష్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# బోర్డు మీటింగ్ లో మాటల వార్

### మౌలిక వసతులకల్పన, బిల్డింగ్ బైలాస్ మార్చాలన్న ప్రజా ప్రతినిధులు




కంటోన్మెంట్ ఏప్రిల్ 8 ప్రజా కలం ప్రతినిధి
కంటోన్మెంట్ బోర్డు సమావేశం వాడి వేడిగా సాగింది. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు నియమాలను మార్పు చేయాల్సిన అవసరం ఉంది అని అధికారులతో పట్టుపట్టారు. బిల్డింగ్ బై లాస్ ను ఇప్పటికైనా మార్పు చేసి స్థానిక నివాసులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. మరోవైపు నియోజకవర్గంలో ఉన్న తాగునీరు మురుగు నీరు సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇక కరెంటు సమస్యకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని బోర్డులో చర్చ కొనసాగింది. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని మొత్తం 8 వార్డులలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించే బాధ్యత బోర్డుదేనని స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ లో నిర్మాణాలకు సంబంధించి బిల్డింగ్ బై లాస్, వేసవి కాలం నేపథ్యంలో నీటి సరఫరా, బోర్డ్ పరిధిలోని వాటర్ బోర్ లకు కరెంట్ కనెక్షన్, సర్వీస్ ఛార్జెస్ , కంటోన్మెంట్ పరిధిలో చేపడుతున్న పలు అక్రమ కట్టడాల విషయంలో చర్యలు తీసుకోవల్సిన అంశం పై చర్చించారు. బోర్డు రెసల్యూషన్స్ లో ఏకపక్షంగా కాకుండా ప్రజల తరపున గొంతు వినిపించడానికి ప్రజా ప్రతినిధులు ఎంపి, ఎమ్మెల్యేలకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలా? విలీనమా? తేల్చండి బోర్డులో పరిధిలో సమస్య లు తీరాలంటే బోర్డు ను జిహెచ్ఎంసి లో విలీనం చేయడమా లేదా? తక్షణమే ఎన్నికలు నిర్వహన చేపట్టాలని సవాలు విసిరారు. ఏదో ఒకటి చేస్తే ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నామినేటెడ్ మెంబర్ తో పాలన ప్రజాస్వామ్యా నికి వ్యతిరేకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక సర్వీస్ ఛార్జెస్ ఎంత బకాయి ఉందో ఖచ్చితంగా తేల్చి,బోర్డు రెసల్యూషన్ పాస్ చేయాలని డిమాండ్ చేశారు.బోర్లకు కరెంట్ ఇవ్వలేం. బోర్డు వాటర్ బోర్ లకు కంటోన్మెంట్ బోర్డు కరెంట్ కనెక్షన్ ఇవ్వడం కుదరదు అని చెప్పడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సాయి బాబా నగర్ లో టాయిలెట్ల నిర్మాణం కోసం టెండర్ ఖరారయిం దని ఆ ప్రాంత ప్రజల సమస్య త్వరలోనే తీరుతుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. బోర్డు పరిధిలోని 14 ఎకరాల ట్రెంచిం గ్ ల్యాండ్ లో డాగ్ కేర్ కు, గోశాల కు రెండు ఎకరాలు కేటాయించినా మిగతా 12 ఎకరాలు, కబ్జాకు గురికాకుండా చూడా లని కమర్షియల్ కార్యక్ర మాలకు ఉపయోగించడం ద్వారా ఆదాయం వచ్చే మార్గాలు చూడాలని సూచించడం జరిగింది. అప్పుడే బోర్డు ఆదా యం పెరిగి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే సూచించారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com